క్లుప్తంగా

కుష్ఠు నిర్మూలనకు సమష్టి కృషి

- జిల్లా క్షయ నివారణ అధికారి వెంకటప్రసాద్



అవగాహన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది

చిత్తూరు రూరల్: కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేదామని జిల్లా క్షయ నివారణ అధికారి వెంకట ప్రసాద్ అన్నారు. మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని చిత్తూరు నగరం కాజూరు అర్బన్ హెల్త్ సెంటర్‌లో మంగళవారం కుష్ఠు నిర్మూలన దినం పై అవగాహన, అనంతరం ర్యాలీ నిర్వహించారు. కుష్ఠుపై ప్రజలకు అవగాహన కల్పించి, దాని నివారణకు అధికారులు, సిబ్బంది బాధ్యతతో పనిచేయాలన్నారు. వ్యాధి అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు శిరీష, షర్మిల, ప్రతాప్, గుణశేఖర్, రవికుమార్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

రూటా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

యాదమరి: మండలంలోని 14 కండిగ ముస్లింవాడలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో రూటా డైరీ, క్యాలెండర్‌ను ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. మంగళవారం సాయంత్రం ఉర్దూ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం భాస్కర్‌రావు ఆధ్వర్యంలో 2024 సంవత్సర క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. హెచ్‌ఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను ఎంతగానో అభివృద్ధి చేసిందని, అలాగే విద్యార్థులకు అన్ని వసతులు కల్పించారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. పది పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా చూడాలన్నారు. రూట ఉపాధ్యాయులు సాహెబ్, గజన్ఫర్‌అలి, జహీర్, మహమ్మద్ గఫూర్, సుబ్రమణ్యం, మధు, నసీమా, పాల్గొన్నారు.

దారి ఆక్రమణలను అరికట్టండి



గుంతూరులో ఆక్రమణకు గురైన దారి

బంగారుపాళెం: రైతులు రాకపోకలు సాగిస్తున్న దారి ఆక్రమణకు గురవుతోందని మంగళవారం రైతులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. గుంతూరుకు చెందిన రైతులు వరదప్పనాయుడు చెరువు సమీపంలోని దారి మీదుగా వ్యవసాయ పొలాలకు, మామిడి తోటలకు రాకపోకలు సాగిస్తున్నామన్నారు. దారిని అదే గ్రామానికి చెందిన రైతు ఆక్రమించుకునేందుకు పనులు చేపట్టారని తెలిపారు. ఈ విషయంపై ఐదు రోజుల క్రితం వీఆర్‌ఓ, రెవెన్యూ అధికారులకు అర్జీ ఇచ్చినా ఫలితం లేదన్నారు. దారితో పాటు చెరువుకు సంబంధించిన స్థలం దురాక్రమణకు గురైందని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు స్పందించి దారి సమస్యను పరిష్కరించి, ఆక్రమణలు అరికట్టాలని కోరుతున్నారు.

విద్యా సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

- డీఈఓ విజయేంద్రరావు

చిత్తూరు కలెక్టరేట్: విద్యార్థుల సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఈఓ విజయేంద్రరావు ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని తేనెబండ ప్రాథమికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, ఆ తర్వాత తరగతుల్లో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, సకాలంలో సిలబస్ పూర్తి చేయకపోతే చర్యలు తప్పవని, టీచర్లు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 మోహన్ పాల్గొన్నారు.

వాహన వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

గుడిపాల: ఎక్సైజ్ కేసులో స్వాధీనం చేసుకున్న వాహనాన్ని వేలం వేసినట్టు ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరిండెంట్ రవి తెలిపారు. గుడిపాల పోలీస్‌స్టేషన్ పరిధిలో కర్ణాటక మద్యం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డ హోండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని గతంలో సీజ్ చేశారు. మంగళవారం గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్‌తో కలిసి ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ దానిని వేలం వేశారు. వేలంలో ఓ వ్యక్తి రూ.44వేలకు దక్కించుకున్నారు.

జగనన్న మేలు విస్మరించం

- పెద్దశెట్టిపల్లెలో స్పష్టం చేసిన మహిళలు
- పల్లెబాట నిర్వహించిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త



కరపత్ర ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి

చిత్తూరు రూరల్: ''అయ్యా!..ఈ ఐదేళ్లు జగన్ మాకు ఎంతో మేలు చేశాడు. అమ్మఒడి.. చేయూత, ఆసరా, సున్నావడ్డీ..ఇలాంటి వాటితో మా ఇంట పథకాలతో మా పరిస్థితులు మార్చుకోగలిగాం.. ఇల్లు కూడా ఇచ్చారు. ఈ పథకాలే మమల్ని బతికిస్తున్నాయి...ఆయన మేలును ఎప్పటికీ మరచిపోం'' అని పలువురు మహిళలు స్పష్టం చేశారు. చిత్తూరు మండలం పెద్దిశెట్టిపల్లెలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పలకరించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఆయా కుటుంబాలు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధి గురించి ఆయన ప్రశ్నించినప్పుడు పలువురు మహిళలు పైవిధంగా స్పందించారు. దీనిపై ఆయన ప్రతిస్పందించారు. దాదాపు ఈ ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రి మాట తప్పకుండా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. అర్హులందరికీ పథకాల ఫలాలు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశారన్నారు. ప్రజలు దీనిని దృష్టిలో ఉంచుకోవాలని మేలు చేసిన వారికి బదులు తీర్చుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.ఎస్‌బాబు నాయుడు, వైస్ ఎంపీపీ జయరాం, రంజని, సర్పంచులు అమర్‌నాథ్‌రెడ్డి, త్యాగరాజులు, మునిరత్నం, భాస్కర్, భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు సుదర్శన్, ప్రతిమారెడ్డి, నాయకులు మాపాక్షి మోహన్, సంపత్, జయపాల్‌నాయుడు, తుమ్మింద కుమార్, రాబర్ట్ పాల్గొన్నారు.

నేటి నుంచి గుడిపాలలో..

గుడిపాల: మండలంలో వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి పర్యటించనున్నట్లు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ జనార్ధన్ తెలిపారు. బుధవారం ఉదయం 7గంటలకు పానాటూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారన్నారు. అలాగే గురువారం మొగరాళ్లపల్లె పంచాయతీ, శుక్రవారం గుడిపాల పంచాయతీలో కార్యక్రమం ఉంటుందన్నారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఇంటర్ పరీక్షల విధుల్లో పీజీటీలకు అవకాశం ప్లీజ్!

- డీవీఈఓకు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ వినతి



డీవీఈఓకు వినతిపత్రం ఇస్తున్న అసోసియేషన్ నాయకులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో పనిచేస్తున్న పీజీటీలకు ఇంటర్ పబ్లిక్ పరీక్షల విధులకు అవకాశం కల్పించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జయప్రకాష్‌నాయుడు మంగళవారం ఇంటర్ డీవీఈఓ సయ్యద్ మౌలాకు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా హైస్కూల్ పాఠశాలల్లో ఇంటర్మీడియట్ తరగతులు బోధిస్తున్న టీచర్లకు ఎంఫిల్, పీహెచ్‌డీ అర్హతలున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో డిపార్ట్‌మెంట్ అధికారులుగా విధులు నిర్వహిస్తున్నారని, త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షల్లో అర్హత ఉన్న పీజీటీలకు అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్స్, మూల్యాంకనంలో అసిస్టెంట్ ఎగ్జామినర్స్‌గా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు రెడ్డి రమేష్‌బాబు, రామయ్య, దామోదర్‌రెడ్డి, దామోదర్‌నాయుడు, సురేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి



సేవా కార్యక్రమంలో ఆర్య వైశ్య నాయకులు

చిత్తూరు రూరల్: జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకుని చిత్తూరు గాంధీ సర్కిల్‌లోని గాంధీ విగ్రహానికి మంగళవారం వాసవి క్లబ్ చిత్తూరు గ్రేటర్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వికలాంగుల ఆశ్రయంలోని విద్యార్థులకు చిత్తూరు ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు ఆరూరు ప్రసాద్ బాబు, శరవణ, ఆరూరు రామ్మూర్తి, వాసవి క్లబ్ గ్రేటర్ చిత్తూరు సభ్యులకు దోమల నిర్మూలనకు బ్యాట్లతో పాటు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ చిత్తూరు గ్రేటర్ అధ్యక్షులు డి గోవర్ధన్, కార్యదర్శి బైసాని చంద్రశేఖర రావు, ట్రెజరర్ పి శ్రీధర్‌రావు, వాసవి క్లబ్ జిల్లా అధికారులు ఓఆర్ నాగేంద్ర, శివప్రసాద్ ఆరూరు రాజు,బద్రీనాథ్, బైసాని బాబురావు, సదుం మనోహర్, శ్రీనివాస్, శేషగిరిరావు, హిందుస్థాన్ మనోహర్, భూషణ్, పత్తి రాజశేఖర్, కేఎం రమేష్, ఇమిడి సురేష్, తిరువీధి రవీంద్రబాబు, జైచంద్రగుప్తా, టీఎస్సీ బాబు సంతపేట నారాయణ గుప్తా సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల దాడులు : సారా విక్రేతలు పరారీ

-సంఘటన స్థలంలో 50 లీటర్ల సారా స్వాధీనం



సారా స్వాధీనం చేసుకున్న పోలీసులు

గుడిపాల: 50లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. ఆయన కథనం ..మండలంలోని రాసనపల్లె దళితవాడ సమీపంలో సారా అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో ఎస్‌ఐ తన సిబ్బందితో దాడులు చేశారు. సారా విక్రయిస్తున్న రాసనపల్లె దళితవాడకు చెందిన ఇందిర(47), అజిత్ (23), విజయ్(25) పోలీసులను గమనించి పారిపోయారు. సంఘటన స్థలంలో 200 సారా ప్యాకెట్లు, 30లీటర్ల సారా ట్యూబ్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి గాలిస్తున్నారు. ఈ దాడుల్లో పోలీసులు రామారావు, బాలసుబ్రమణ్యం, కార్తీక్, ఎబినైజర్ తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లె వద్ద కర్ణాటక మద్యం..

చిత్తూరు అర్బన్: చిత్తూరులోని గాజులపల్లె వద్ద మంగళవారం తాలూకా పోలీసులు కర్ణాటకమద్యం స్వాధీనం చేసుకున్నట్టుఎస్‌ఐ ఉమామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. గంగసారంకు చెందిన సత్య (45) కర్ణాటక మద్యం తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతడి నుంచి 102 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

గ్రామీణులు హక్కులను తెలుసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

యాదమరి: గ్రామీణులు తమ హక్కులను తెలుసుకోవాలని తహసీల్దార్ హనుమంతు కోరారు. మండలంలోని పెరుమాళ్లపల్లె దళితవాడలో మంగళవారం మానవహక్కులపై గ్రామీణ ప్రజలకు సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతు గ్రామంలో ఎటువంటి సమస్యలు వచ్చినా నేరుగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. మధ్య వర్తులతో పంచాయితీలు వద్దని కోరారు. అలాగే భూముల వద్ద సమస్యలు వస్తే మధ్యవర్తులతో ఆశ్రయించకుండా నేరుగా వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. అధికారులు, దళిత నేతలు మురుగేష్, చిట్టిబాబు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



ఆరిమాకులపల్లెలో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

యాదమరి: ఆరోగ్యశ్రీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని యాదమరి వైద్యాధికారి అనిల్‌కుమార్ నాయక్ కోరారు. మంగళవారం ఆరిమాకుల పల్లెలో ఆరోగ్యశ్రీ పథకానికి సంబంధించి యాదమరి వైద్య సిబ్బంది ప్రచారం నిర్వహించారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.5లక్షలు ఉండేదని, ప్రస్తుతం రూ. 25లక్షల వరకు ఉచితంగా చికిత్స చేసుకోవచ్చునని వివరించారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసుకోవాలంటే ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా చేసుకోవచ్చునని తెలిపారు. సీహెచ్‌ఓ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పరీక్ష పే రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌గా చిట్టిబాబు

చిత్తూరు కార్పొరేషన్: పరీక్ష పే చర్చా అవగాహన కార్యక్రమ రాష్ట్ర రిసోర్స్‌పర్సన్‌గా బీజేపీ సీనియర్ నాయకులు చిట్టిబాబు నియమితులయ్యారు. జాతీయ బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ కనూంగా ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీచేశారు. ఫిబ్రవరి 2న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో దేశవ్యాప్తంగా 250 మంది విషయ నిపుణులతో కార్యగోష్టి కార్యక్రమం జరగనుంది. ఈ సదస్సుకు ఏపీ తరపున చిట్టిబాబు వెళ్లనున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం



మహిళా సంఘ సభ్యులకు మెగా చెక్కును అందజేస్తున్న సునీల్‌కుమార్, అధికారులు

- వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పూతలపట్టు ఇన్‌చార్జ్ డాక్టర్ సునీల్‌కుమార్
- నాల్గో విడతలో 1,502 సంఘాలకు రూ 17.15 కోట్ల మంజూరు

బంగారుపాళెం: రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మంగళవారం సాయంత్రం వైఎస్సార్ ఆసరా వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సునీల్‌కుమార్ హాజరయ్యారు. మండలంలో 1,502 సంఘాల మహిళలకు మంజూరైన రూ. 17, 15, 21,748 చెక్కును నాయకులు, అధికారులతో కలిసి అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి సీఎం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నవరత్నాల పేరుతో వివిధ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు మహిళా సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు స్వయం సహాయక సంఘాల బ్యాంకు రుణాలను విడతలవారిగా ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాలుగు విడతల్లో 502 సంఘాల్లోని 14,564 మంది సభ్యులకు రూ.68.61 కోట్లను రుణ మాఫీ చేశారని చెప్పారు.

టీడీపీ నేతల మాటలు నమ్మి మోసపోవద్దు

టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలను నమ్మి అక్కచెల్లెమ్మలు మోసపోవద్దని సునీల్‌కుమార్ సూచించారు. 2014లో డ్వాక్రా రుణమాఫీ చేస్తామని మోసం చేసి నట్టేట ముంచిన విషయాన్ని గుర్తు చేశారు. తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పరన్నారు. 2019 ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నాలుగున్నరేళ్ల పాలనలో పూర్తిగా అమలు చేశారని చెప్పారు. జిల్లా వ్యవసాయ సలహామండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీలు శిరీష్‌రెడ్డి, జయకుమార్, జెడ్పీటీసీ సోమశేఖర్, సర్పంచులు వాణిప్రియ, ఉమాదేవి, ఈడిగ, కురబ, వడ్డెర కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు ఎల్లప్ప, అమరనాథ్, మొగిలీశ్వర, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు శరత్‌రెడ్డి, కృష్ణమూర్తి, ప్రవీణ్‌రెడ్డి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతిరాజు, సింగిల్ విండో అధ్యక్షుడు దత్తాత్రేయరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి, వెలుగు ఏపీఎం మీరాబాయి పాల్గొన్నారు.



హాజరైన సంఘ సభ్యులు

జంతువులను హింసించొద్దు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సాయిసుధ, రవితేజ

గుడిపాల: జంతువులను ఎవరూ హింసించరాదని గుడిపాల, బొమ్మసముద్రం పశువైద్యాధికారులు సాయిసుధ, రవితేజ విజ్ఞప్తి చేశారు. మంగళవారం జంతుసంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా నరహరిపేట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు జంతువులతో ఎలా ఉండాలి? అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, జంతువులకు సంబంధించిన చట్టాలను దృశ్యమాధ్యమంతో వివరించారు. అనంతరం 197రామాపురంలో పశు వైద్యశిబిరం నిర్వహించారు. పిడుదుల మందు, దూడలకు నట్టల నివారణ, మినరల్ మిక్సర్ అందజేశారు. అధిక పాలదిగుబడికి అనుసరించవలసిన పద్ధతులను పాడి రైతులకు తెలియజేశారు. మెలకువలు రైతులకి తెలియజేశారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోండి

ఐరాల: పాడి రైతులు వైఎస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశుసంవర్థక శాఖ ఏడీ పద్మావతి సూచించారు. నాగవాండ్లపల్లె దళితవాడలో మంగళవారం పశు బీమా పథకంపై ఆమె పాడి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ పశు బీమా పథకంలో చేరిన పాడి రైతు 20 శాతం వాటా చెల్లిస్తే మిగిలిన 80 శాతంలో కేంద్ర ప్రభుత్వం 40 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా చెల్లిస్తాయని తెలిపారు. అలాగే గొర్రెల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు, పాడి ఆవుల పొదుగు వ్యాధిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.



అవగాహన కల్పిస్తున్న ఏడీ పద్మావతి

ఆరోగ్య సురక్షతోనే ఆరోగ్యం పదిలం



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రియాంక



గుడిపాల: రోగులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ సంధ్య

తవణంపల్లె: జగనన్న ఆరోగ్య సురక్షతో కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకొని పేదల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని తవణంపల్లె తహసీల్దార్ గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ద్వారకాపురంలో జగనన్న ఆరోగ్యసురక్ష-2 కార్యక్రమం కింద వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు, డాక్టర్ ప్రియాంక, గైనకాలజిస్టు డాక్టర్ షర్మద, కంటి వైద్య నిపుణులు డాక్టర్ విజిత రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లను పంపిణీ చేశారు. ఎంపీడీఓ అబ్దుల్‌కలాంఆజాద్, సర్పంచ్ జయసుధ, ఎంపీటీసీ డేవిడ్, వైస్ సర్పంచ్ వరప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి, సీహెచ్‌ఓ రాజామణి, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్, రెడ్డెమ్మ, నిర్మలమ్మ, శ్రీహరి, హెల్త్ అసిస్టెంటు సుబ్రమణ్యంరెడ్డి పాల్గొన్నారు.

బసవాపల్లెలో 'జగనన్న ఆరోగ్య సురక్ష'

గుడిపాల: పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఓ వరమని గుడిపాల పీహెచ్‌సీ వైద్యాధికారి సంధ్య అన్నారు. మంగళవారం బసవాపల్లె సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరం నిర్వహించారు. 307 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్లు రవి, తేజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ సునీల, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



గుడిపాల: మందులు తీసుకుంటున్న రోగులు



మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది